ఇషాన్ కిషన్ సూపర్ సెంచరీ

- ఇండియా-సి జట్టు భారీ స్కోర్
- ఇండియా ఎ 288/8
- అర్ధ సెంచరీలతో రాణించిన సామ్స్ ములానీ, తనుష్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఇండియా బి టీమ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా సి జట్టు క్రీడాకారుడు ఇషాన్ కిషన్ సెంచరీతో కదంతొక్కాడు. కిషన్ అద్భుత ఆటతో ఇండియా సి జట్టు భారీ స్కోర్ దిశగా పయనిస్తోంది. మరో మ్యాచ్‌లో ఇండియా ఎ,డి జట్లు పోటీ పడ్డాయి. ఇండియా ఎ జట్టులో సామ్స్ ములానీ, తనుష్‌లు అర్ధసెంచరీలు సాధించారు. గురువారం అనంతపురం ఆర్‌డిటి స్పోర్ట్స్ సెంటర్‌లో ఉన్న రెండు మైదానాల్లో రెండో రౌండ్ మ్యాచ్ ఇండియా ఎ, డి మధ్య, ఇండియా బి, సి జట్ల మధ్య నాలుగు రోజుల క్రికెట్ మ్యాచ్‌లు మొదలైయ్యాయి.

ఇషాన్ కిషన్ మెరుపులు.. ఇండియా సి 375/5

టాస్ నెగ్గిన ఇండియా బి జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత జట్టు వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ రెండవ స్థానంలో వచ్చి 126 బంతుల్లో 14 ఫోర్లు, 3 భారీ సిక్సర్లతో 111 పరుగులు చేశాడు. ఇతనికి తోడుగా బాబా ఇంద్రజిత్ 136 బంతుల్లో తొమ్మిది బౌండరీల సహాయంతో 78 పరుగులు చేశాడు. రుతురాజ్ గైక్వాడ్ 46, సాయిసుదర్శన్ 43, రజత్ పటిదార్ 40 పరుగులు చేశారు. ఆటముగిసే సమయానికి ఇండియా సి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 79 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 375 పరుగులు చేసింది. ఇండియా బి జట్టు బౌలర్లలో ముకేష్‌కుమార్ మూడు, నవదీప్ సైనీ, రాహుల్ చాహర్ చెరో వికెట్ తీసుకున్నారు.

ఇండియా ఏ జట్టు 288/8

మరో మ్యాచ్‌లో ఇండియా ఎ, డి జట్లు పోటీ పడ్డాయి. టాస్ నెగ్గిన ఇండియా డి జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. ఇండియా ఎ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆటముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి 288 పరుగులు చేసింది. జట్టులో సామ్స్ ములానీ 88 (8 ఫోర్లు, 3 సిక్స్‌లు), తనుష్ కొటియన్ (6 ఫోర్లు, ఒక సిక్సర్)తో అర్ధసెంచరీలు చేశారు. ఐపిఎల్ స్టార్ ప్లేయర్ రియాన్ పరాగ్ 29 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక్క సిక్సర్‌తో 37 పరుగులు చేశారు. ఇండియా డి బౌలర్లలో హర్షిత్ రాణా, కవిరప్ప, అర్ష్‌దీప్ సింగ్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

విద్యుత్ తీగలు తగిలి యువకుడి మృతి

ప్రజాశక్తి - హలహర్వి (కర్నూలు)

కర్నూలు జిల్లా హలహర్వి మండలంలోని చింత కుంట గ్రామంలో గురువారం 11కెవి విద్యుత్ తీగలు తగిలి దాసరి అర్జున్ (16) మృతి చెందారు. బంధువుల వివరాల మేరకు... దాసరి వెంకటేష్, సావిత్రమ్మలకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. రెండవ కుమారుడు దాసరి అర్జున్ తన ఇంటి మేడపైకి ఎక్కాడు. ప్రమాదవ శాత్తు 11కెవి విద్యుత్ తీగలు తగలడంతో కింద పడిపోయాడు. గుర్తించిన తల్లిదండ్రులు బళ్లారి ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో సిఐడి అధికారుల తనిఖీ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లి సబ్ కలెక్టరేట్‌తో పాటు తహశీల్దార్ కార్యాలయాలను సిఐడి అధికారులు తనిఖీ చేశారు. ఈ కేసులో ప్రమోయం ఉన్న ఏడుగురిని విచారించారు. సిఐడి అధికారులు మదనపల్లెకు వచ్చారన్న విషయం తెలుసుకున్న కేసులో ప్రమేయం ఉన్న కొందరు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసుకుని పలాయనం చిత్తగించారు.

విశాఖను నెంబర్ 1 స్థానంలో నిలపాలి

- దిశా సమావేశంలో ఎంపీ శ్రీ భరత్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

సమ్మిళిత అభివృద్ధి విధానాలను అవలంభిస్తూ, యువత ఉపాధికి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, విశాఖపట్టణం జిల్లాను దేశంలోనే నెంబర్ -1 స్థానంలో నిలబెట్టాలని, దీనికి ప్రజా ప్రతినిధులు, అధికారులు అవిరళ కృషిచేయాలని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. రాష్ట్ర పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాల తీరుతెన్నులు, సమస్యలు, ఎదురవుతున్న సవాళ్లు, అధికారుల సమన్వయం తదితర అంశాలపై గురువారం కలెక్టరేట్‌లో దిశా (డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ కో-ఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ, మానటరింగ్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సమీక్షించారు. 29 విభాగాల పరిధిలో కేంద్రం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, ప్రధానమంత్రి పసల్ బీమా యోజన, డిజిటల్ ఇండియా, నేషనల్ లైవ్ స్టాక్, గోకుల్ మిషన్, ప్రధాన మంత్రి మాతృవంద యోజన, నేషనల్ హెల్త్ మిషన్, జలజీవన్ మిషన్, పిఎం పోషణ్, ఖేలో ఇండియా, సంసద్ ఆదర్శ గ్రామ యోజన, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, ప్రధాన మంత్రి విశ్వకర్మ తదితర 66 కేంద్ర ప్రాయోజిత పథకాల తీరుతెన్నులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వాటి ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించాలని, పథకాల అమలు కోసం కేంద్రం నుంచి వస్తున్న నిధులను సమృద్ధిగా వినియోగించాలని, లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పి.గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్‌బాబు పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తటంతో పాటు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలను, అధికారులు చేస్తున్న కృషిని వివరించారు. సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, జిల్లా పరిషత్ సిఇఒ సత్యనారాయణ, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మిగులు సీట్ల భర్తీకి ఓపెన్ కౌన్సిలింగ్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ద్వారా అందిస్తున్న అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్‌లో మిగులు సీట్ల భర్తీకి ఈనెల 20న ఓపెన్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు సిటియు విసి కట్టమని తెలిపారు. బిఎస్‌సి కెమిస్ట్రీ, బోటనీ, జియాలజి, ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్, బిబిఎ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజెమెంట్‌లలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను తొలి కౌన్సిలింగ్ ద్వారా సీట్లు భర్తీ చేశామని తెలిపారు. ఇంకా కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నందున ఓపెన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఎన్‌టిఎ నిర్వహించిన సియుఐఐటి(యుజి) పరీక్ష రాసిన వారు, లేదా ఇంటర్మీడియట్ పాసు అయిన వారు షషష.ఖిఖుజూ.ఘ.ఱఅలో ఇచ్చిన లింకు ద్వారా తమ పేరును ఈనెల 19లోగా రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ క్యాంపస్ లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్‌ను లేదా ఫోన్ నెంబర్ 0892296033ను సంప్రదించాలని తెలిపారు.

సరుకు రవాణాలో ఈస్ట్ కోస్ట్ రైల్వే రికార్డు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ (విశాఖ)

ఈస్ట్ కోస్ట్ రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేవలం 160 రోజుల్లో 100 మిలియన్ టన్నుల వస్తువులను అన్‌లోడ్ చేయడం ద్వారా సరకు రవాణాలో రికార్డు సాధించింది. 2024 సెప్టెంబర్ 7వ తేదీకి 100.44 మిలియన్ టన్నులను విజయవంతంగా అన్‌లోడ్ చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో 6.5 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ పనితీరు గత సంవత్సరం 6.15 మిలియన్ టన్నులను అధిగమించింది. విభాగాల వారిగా ఖుర్దా రోడ్ డివిజన్‌లో 60.38 మిలియన్ టన్నులు, వాల్తేరు డివిజన్‌లో 22.68 మిలియన్ టన్నులు, సంబల్పూర్ డివిజన్లో 17.38 మిలియన్ టన్నులు అన్‌లోడ్ అయ్యాయి. ఈస్ట్ కోస్ట్ రైల్వే తన పరిధిలోని కీలక పరిశ్రమలు పోర్టుల రవాణా అవసరాలకు మద్దతు ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తోందని, రైల్వే పరదీప్, విశాఖపట్నం (వైజాగ్), గంగవరం, గోపాల్‌పూర్, ధామ్రాతో సహా ప్రధాన ఓడరేవులకు సేవలు అందిస్తుందని, ఉక్కు, విద్యుత్, పటిక వంటి క్లిష్టమైన పరిశ్రమల రవాణా అవసరాలను తీరుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

కృత్రిమ మేధపై పరిశోధనలకు గీతం వర్సిటీకి భారీ ప్రాజెక్టు

ప్రజాశక్తి -మధురవాడ: కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ లక్ష్యాలలో భాగంగా కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), మెషిన్ లెర్నింగ్ పరిశోధనలకు భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి భారీ పరిశోధన ప్రాజెక్టును మంజూరు చేసింది. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్. పి.భరణి చంద్రకుమార్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్‌గా వ్యవహరించనున్నారు. ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, వికాస్ శ్రీ వాత్సవ్‌లు ఈ పరిశోధన ప్రాజెక్టుకు సహకారం అందించనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా పరిశోధనలతో పాటు కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్‌లలో టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌ను గీతం విశ్వవిద్యాలయంలో నెలకొల్పనున్నారు. ఈ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ ద్వారా దాదాపు 50 స్టార్టప్‌లను విశాఖలో ప్రోత్సహించడంతో పాటు 2026 నాటికి కనీసం 20 ఐటి ఉత్పత్తులను మార్కెట్‌లోకి తేవాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్. పి.భరణి చంద్రకుమార్ తెలిపారు. దాదాపు రూ.4.57 కోట్ల వ్యయంతో నిర్వహించనున్న ఈ పరిశోధన, టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌లో భాగంగా నెలకొల్పే ప్రాజెక్టు కేంద్రం ద్వారా పరిశోధనలు, స్టార్టప్‌ల ఏర్పాటు, సాంకేతిక పత్రాలను వెలువరించడం, నూతన ఐటి ఉత్పత్తుల అభివృద్ధి, పేటెంట్ హకులు పొందొచ్చని వెల్లడించారు. కాగా, ఆర్టిషీ షియల్ ఇంటిలి జెన్స్‌పై ప్రతిష్టాత్మక పరిశోధన ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించిన గీతం పరిశోధక బృందాన్ని ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ వై.గౌతమ్‌రావు అభినందించారు.

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS
మంగళగిరి బ్రాంచ్, డి.నెం.ఎఫ్-427 & 428, 1వ అంతస్తు, అంకమాస్ ప్లాజా, తెనాలి రోడ్డు, మంగళగిరి-522503
CIN : L85110KA1987PLC008699.
ఇ-మెయిల్ : mangalagiri@canfinhomes.com
ఫోన్: 7625079244, ల్యాండ్‌లైన్ నెం: 08645-234589

స్థిరాస్తి అమ్మకపు ప్రకటన

[proviso to rule 9 (1)]
(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 9(1) ప్రకారం, బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తి అమ్మకము)

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, మంగళగిరి బ్రాంచ్ వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి తేది.03.10.2024 న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే" అనే ప్రాతిపదికపై అమ్మకం జరుపబడును. కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే శ్రీ జోషిబట్ల వరుణ్ కుమార్ మరియు శ్రీమతి జోషిబట్ల స్వప్న వార్లను తేది.12.09.2024 నాటికి రూ.46,23,105/- (అక్షరాల నలభై ఆరు లక్షల ఇరవై మూడు వేల నూట ఐదు రూపాయలు మాత్రమే) వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర రూ.21,00,000/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు రూ.2,10,000/- (అక్షరాల రెండు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం.1 : కృష్ణా జిల్లా, గంటుపల్లి వద్ద గల ఆర్.ఎస్.నెం.238/1 నందు 4737.4 చ॥గ॥లు విస్తీర్ణంలోని 46.07 చ॥గ॥లుతో ఉన్న అవిభాజ్యమైన వాటాతో ఉన్న ఆస్తి. హద్దులు : తూర్పు : పచ్చపట్ల చంద్రశేఖర్ యొక్క ఆస్తి కొంతవరకు మరియు రోడ్డు కొంతవరకు, దక్షిణం : మరుపూడి విష్ణువర్ధన్ రావు మరియు ఇతరుల యొక్క ఆస్తి, పడమర : మరుపూడి సుదర్శన ఆంజనేయులు & సన్స్ యొక్క ఆస్తి, ఉత్తరం : మరుపూడి అన్నపూర్ణాదేవి మరియు ఇతరుల యొక్క ఆస్తి.

ఐటమ్ నెం.2 : అంజన గ్రీన్ పార్క్ నందు నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.518తో ఉన్న ప్లింత్ 855 చ॥అ॥లు కామన్ ఏరియా 114 చ॥అ॥లు మరియు 100 చ॥అ॥లులోని కార్ పార్కింగ్ నెం.1 కలదు. హద్దులు : తూర్పు : ఉమ్మడి నడక దారి మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఉమ్మడి నడక దారి, ఉత్తరం : ఓపెన్ టు స్కై మరియు ఓపెన్ టు స్కై.

తాకట్టు ఋణభారములు : లేవు

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : (www.canfinhomes.com) నందు ఇవ్వబడినవి. దయచేసి ఈ క్రింది లింక్‌ను దర్శించండి https://www.canfinhomes.com/SearchAuction.aspx

తేది : 12.09.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : మంగళగిరి కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ — **డిమాండ్ నోటీసు**
సంప్రదించు చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్‌సులా బిజినెస్ పార్క్, గన్‌పత్రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400 013. సంప్రదించు నెం. (022) 66069383

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్కరూల్ 3తో చదువగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టం") యొక్కసెక్షన్ 13(2) క్రింద.

ఏదైతే, క్రింది సంతకందారు టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (TCHFL) యొక్క అధీకృత అధికారిగా, చట్టం క్రింద మరియు రూల్స్ యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ తేదీనాటి వివరాలతో కూడిన డిమాండ్ నోటీసులను ఇప్పటికే జారీచేయబడినవి, చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) (అందరు విడివిడిగా లేదా ఉమ్మడిగా "బాధ్యులు"గా పేర్కొనబడిన)/ దిగువ జాబితాలోని చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులను, దిగువ ఇచ్చిన వివరాల ప్రకారం, సంబంధిత నోటీసుల తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవసిందిగా కోరినారు. సదరు నోటీసుల కాపీలు అక్నాలెడ్జిమెంట్ మార్గాల రిజిస్టరు పోస్టు ద్వారా పంపబడినవి మరియు క్రింది సంతకందారుని వద్ద లభించును, మరియు సదరుబాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు అవసరమైనచో వారు ఏదేని పనిదినమున కార్యాలయ పనివేళల్లో క్రింది సంతకందారు నుండి సదరు కాపీలను సేకరించవచ్చును.

పై దానికి అనుగుణంగా, సదరు బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులకు ఇందుమూలంగా మరొకసారి నోటీసు ఇవ్వబడునది ఏమనగా, సంబంధిత నోటీసుల తేదీ నుండి 60 రోజుల్లోగా TCHFLకు సదరు బాధ్యుల ద్వారా నిర్వహించుబడిన ఏదేని, రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలు/ లిఖిత రూపంలో చదువగల చెల్లింపులు/ లేదా పరిపూర్తత తేదీనాటికి కాలంలో క్రింద పేర్కొనబడిన తేదీల నుండి దిగువ వివరించినట్లు తదుపరి వడ్డీతోపాటు, వారి పేర్లకు ఎదురుగా ఇవ్వబడిన దిగువ సూచించిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. సదరు బాధ్యులకు సంబంధించి రుణాలను తిరిగి చెల్లించు బకాయి కొరకు హామీగా, దిగువ హామీచూపిన ఆస్తులు TCHFLకు తాకట్టుపెట్టబడినది.

క్ర సం.	రుణ ఖాతా నెం.	బాధ్యులు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధుల(ల) పేరు	దిగువ తేదీనాటికి బాకీయున్న పూర్తి బకాయి (రూ.)	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఏ తేది
1.	TCHHL08030 00100084406.	శ్రీ చెన్ వి సాయి కృష్ణ (రుణగ్రహీత) మరియు 2) శ్రీ సిహెచ్. హనుమంత రావు (సహ-రుణగ్రహీత)	06-09-2024 నాటికి రూ. 48,23,319/- (రూపాయలు నలభైఎనిమిది లక్షల ఇరవైమూడువేల మూడువందల పందొమ్మిది మాత్రమే)	06-09-2024 & 03-09-2024

స్థిరాస్తి వివరణ : పెనమకూరు గ్రామం, పెనమకూరు గ్రామపంచాయతీ ప్రాంతం, తోట్లవల్లూరు మండలం, పుయ్యూరు సబ్-రిజిస్ట్రీ-521165, కృష్ణా జిల్లా, ఆం.ప్ర లోని ఆర్ఎస్ నెం.314/2, సమీప డోర్ నెం.3-101 లోగల అన్ని హక్కులు లేదా ఈస్మెంట్‌తో నివాసిత సైటు యొక్క 520 చ.గ.లు లేదా 434.72 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. 30 చ.గ.లకు ఐటమ్ నెం.1: 490చ.గ.ల ఐటమ్ నెం.2. పూర్తి విస్తీర్ణం 520 చ.అ.ల సైటు రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.5796/2015 ప్రకారం శ్రీ చెన్ వి సాయి కృష్ణ పేరునగల కలదు. ఈ క్రింది విధంగా సరిహద్దులు : 1వ ఐటం : తూర్పు: ప్రక్క శ్రీనివాస శర్మ మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: కోడే వెంకటేశ్వరరావు ఆస్తి, పడమర: కనకమేడల కోనరాజు ఆస్తి, ఉత్తరం: 2వ ఐటం. 2వ ఐటం : తూర్పు: ప్రక్క పట్టాభి రామశర్మ మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం : 1వ ఐటం, కనకమేడల కోనరాజు ఆస్తి, పడమర: కనకమేడల కోనరాజు ఆస్తి, ఉత్తరం: యెనిగళ్ల సూర్యనారాయణ ఆస్తి.

6.	TCHHL04340001 00295112 & TCHIN04340001 00301534.	శ్రీ మారుముడి నితిన్ జోషి (రుణగ్రహీత) శ్రీమతి మారుముడి అమాల్య (సహ రుణగ్రహీత)	09-09-2024 నాటికి రూ. 22,34,008/- (రూపాయలు ఇరవైరెండు లక్షల ముప్పైనాలుగువేల ఎనిమిది మాత్రమే)	09-09-2024 & 01-09-2024

స్థిరాస్తి వివరణ : ఐటం నెం. 1 : కృష్ణా జిల్లా, కనుమోలే ఎస్ఆర్ఓ, బాపులపాడు మండలం, బాపులపాడు పంచాయతీ మరియు గ్రామం (డోర్ నెం.5-139 సమీపంలో)ని ఆర్.ఎస్.నెం.94/3లోని 285.4చ.గ.ల విస్తీర్ణం. సరిహద్దులు : తూర్పు : అయినపల్లి వెంకటబ్బనాగేంద్ర కుమార్ స్థలం; దక్షిణం: దివి రాఘవేంద్రరావు సైట్; పడమర: మల్లంపాటి శ్రీమన్నారాయణ సైటు; ఉత్తరం : వాకాడ చిట్టెమ్మ ఆ స్థలం తర్వాత 2.5 చ.గల వెదల్పు. ఐటం నెం. 2 : సెటిల్‌మెంట్ డీడ్ నెం.4246/2024 ఆధారంగా శ్రీ మదుముడి నితిన్ జోషి పేరునగల బాపులపాడు గ్రామం వద్దఉన్న "ప్రతిమ టవర్స్" యొక్క ఫ్లింత్ ఏరియా, ఉమ్మడి ఏరియాతోకలిపి 803 చ.అ.ల నిర్మితమైన ఏరియాతో రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.6లోని 47.0చ.గ.ల విస్తీర్ణపు విదడీయలేని భాగం. ఈ క్రింది విధంగా సరిహద్దులు: సరిహద్దులు: తూర్పు: ఐపెన్ టు స్కై, దక్షిణం : ఐపెన్ టు స్కై, పడమర: ఐపెన్ టు స్కై, ఉత్తరం : కారిడార్.

చెల్లింపు మరియు లేదా/సరిపూర్తత తేదీనాటికి వెచ్చించిన ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥నవి సంబంధిత డిమాండ్ నోటీసులో మరిన్ని ప్రత్యేకంగా చూపిన రేటుపై తదుపరి వడ్డీఅదనపు వడ్డీతోసహా చెల్లించవలసిందిగా కోరబడినది. ఒకవేళ సదరు బాధ్యులు పైన చూపినట్లుగా, TCHFLకు చెల్లింపులు చేయుటలో విఫలం చెందిన విషయంలో, ఖర్చులు & పరిణామాలతో పైన చెప్పిన బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల పూర్తి బాధ్యతపై సదరుచట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద పైసెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తులపై TCHFL చర్యలు తీసుకొంటుంది.

సదరు బాధ్యులు / చట్టబద్ధవారసులు/చట్టబద్ధ ప్రతినిధులు సదరు చట్టం క్రింద TCHFL వారిచ్రాతపూర్వక అనుమతి లేనిదే అమ్మకం, లీజు లేదా ఇతర రూపాల ద్వారా పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ / స్థిరాస్తుల(ల) బదిలీ చేయుటలో సదరు చట్టం క్రింద నిషేధింపబడినారు. చట్టం లేదా రూల్స్ యొక్క నియమాలనుఉల్లంఘించుట లేదా ఉల్లంఘించుటకు ప్రేరేపించే ఎవరైనా వ్యక్తికి చట్టం క్రింద జైలుశిక్ష మరియు / లేదాజరిమానా విధించబడు ఆస్కారాలు ఉంటాయి.

ప్రదేశం : ముంబయి, సం/- అధీకృత అధికారి,
తేది : 13-09-2024 టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

సత్యమేవ జయతే
Ministry of Information and Broadcasting
Government of India

71వ జాతీయ చలన చిత్రాల అవార్డులు 2023

ఎంట్రీల కొరకు ఆహ్వానం

ఫిల్మ్ & సినిమాలపై రచనలు

అర్హత

ఫీచర్ & నాన్-ఫీచర్ ఫిల్మ్
ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో సిబిఎఫ్‌సిచేత ధృవీకరించబడినది

పుస్తకాలు, అర్టికల్స్/ రివాస్ సినిమాలపై ప్రచురించబడినవి

01.01.2023 నుండి 31.12.2023 వరకు
(రెండు రోజులతో కలిపి)
ఏవేని సందేహాల కొరకు కాల్ చేయండి: 011-26499378/ 357
(వారం దినము ల్లో ఉ॥ 09:30గం.ల నుండి సా॥ 05:00గం.లు)

18.09.2024 నాటికి (సా॥ 5:00గం.ల వరకు) నియమలు కొరకు
మరియు ఆన్‌లైన్ దాఖలుచేయుట కొరకు దర్శించండి: www.mib.gov.in

పత్రాలన్నింటిని ఇచ్చిన చిరునామాకు తప్పక పంపవలెను:

నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ సెల్
సమాచార& ప్రసార మంత్రిత్వశాఖ
భారత ప్రభుత్వం
సిరిఫోర్ట్ ఆడిటోరియం కాంప్లెక్స్
ఆగస్టు క్రాంతి మార్గ్
న్యూఢిల్లీ-110049
Email: 71nfa2023@gmail.com
Website: www.mib.gov.in

cbc 22201/11/0013/2425

ది తెనాలి పి అండ్ టి ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రిడిట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, తెనాలి

సర్వసభ్య సమావేశము నోటీసు

తేది:13-09-2024

ది తెనాలి పి అండ్ టి ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రిడిట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, తెనాలి, 61వ వార్షిక సర్వసభ్య సమావేశము ది.06-10-2024న ఆదివారం ఉదయం 10-00 గం॥లకు సొసైటీ అధ్యక్షులు ఎం.రవికుమార్ అధ్యక్షతన జరుపబడును.

వేదిక: తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం, ఎన్.జి.ఓ.హోమ్ ప్రక్కన, కొత్తపేట, తెనాలి.

కావున సొసైటీ సభ్యులందరూ సర్వసభ్య సమావేశమునకు హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది.

తెనాలి, సి.హెచ్.భాగ్యరాజు,
13-09-2024. కార్యదర్శి,
సెల్:8247855517, 08644-229200, 220099

పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
Piramal Capital & Housing Finance
సిఐఎన్ : ఎల్65910ఎంహెచ్1984పిఎల్‌సి032639
రిజిష్టర్డు ఆఫీసు చిరునామా : యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి బిల్డింగ్, పిరమల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్ కామని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్ల (వెస్ట్), ముంబయి-400 070.
బ్రాంచి చిరునామా : థిరజ్ బాగ్, బిల్డింగ్ "ఎ" గ్రౌండ్& 1వ అంతస్తు, యాక్సిస్ బ్యాంక్ ప్రక్కన, మొనాలిస బిల్డింగ్ ఎదురుగా, ఆగ్రా రోడ్, హరినివాస్ సర్కిల్, థాణె (వెస్ట్)-400 602.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే ది సెక్యూరిటైజేసన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్